**'వైఫ్ ఆఫ్' (ఈటీవీ విన్) మూవీ రివ్యూ**

ఇటీవల కాలంలో కొన్ని సినిమాలు థియేటర్ కి వచ్చిన నెల రోజుల తర్వాత ఓటీటీ ప్లాట్ ఫామ్ పైకి వస్తుంటే, మరికొన్ని సినిమాలు నేరుగా ఓటీటీకి వస్తున్నాయి. అలా నేరుగా ఓటీటీకి వచ్చిన సినిమానే 'వైఫ్ ఆఫ్'. భాను యేరుబండి దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ నెల 23వ తేదీ నుంచి 'ఈటీవీ విన్'లో స్ట్రీమింగ్ అవుతోంది.



# నిజం చెప్తాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక



**ఆర్జీవీకి మరోసారి ఏపీ పోలీసుల నోటీసులు**

సోషల్ మీడియాలో టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లపై అభ్యంతకర పోస్టుల కేసులో వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మకు ఏపీ పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 4న విచారణకు హాజరు కావాలని ప్రకాశం జిల్లా ఒంగోలు రూరల్ పోలీసులు ఆయనకు వాట్సప్



సూర్యాపేట | గురువారం | 30-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 347 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఫిబ్రవరి 10 లోగా కొత్త టూరిజం పాలసీ..

**గోదావరి, కృష్ణా పుష్కరాలకు అందర్నీ ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయండి**

- దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించేలా అత్యుత్తమ పాలసీని తయారు చేయాలన్న సీఎం
- ఎకో, టెంపుల్ టూరిజంపై ఎక్కువగా దృష్టి సారించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2

హైదరాబాద్,జనవరి29,(నిజం చెపుతాం) రానున్న గోదావరి, కృష్ణా పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులను, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈరోజు ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నూతన టూరిజం పాలసీని ఫిబ్రవరి 10వ తేదీలోగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా అత్యుత్తమ పాలసీని రూపొందించాలన్నారు. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమ్మక్క, సారలమ్మ జాతర సమయంలో భక్తులు, పర్యాటకులను ఆకర్షించేందుకు రెవెన్యూ, అటవీ, పర్యాటక శాఖలు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జాతర సమీపంలోని పర్యాటక ప్రాంతాలు, ఆలయాలను కలుపుతూ ఒక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ వంటి ప్రాంతాలలో ఎకో టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులనుఆదేశించారు. ఇందిరా పార్క్, సంజీవయ్య పార్క్, ఎన్టీఆర్ పార్క్‌లను కలుపుతూ టూరిజం..

### ఒలింపిక్స్ నిర్వహణ అన్ని రంగాలకు లాభదాయకం



- దెహ్రాడూన్‌లో 38వ జాతీయ క్రీడలను ప్రారంభించిన ప్రధాని మోదీ
- భారత్ లో 2036లో ఒలింపిక్స్ నిర్వహణ హక్కుల కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నామన్న ప్రధాని

న్యూఢిల్లీ,జనవరి29,(నిజం చెపుతాం ఒలింపిక్స్ క్రీడల నిర్వహణకు సంబంధించి ప్రధానమంత్రి మోదీ కీలక ప్రకటన చేశారు. 38వ జాతీయ క్రీడలను దెహ్రాడూన్‌లో ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఒలింపిక్స్ వల్ల అనేక రంగాల్లో విస్తృత అవకాశాలు వస్తాయని అన్నారు. భారత్‌లో 2036 ఒలింపిక్స్ నిర్వహణ హక్కుల కోసం తాము విశ్వప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.ఇవి కేవలం క్రీడలకే పరిమితం కాదని, ఇవి జరిగిన ప్రదేశాలలో అన్ని రంగాలు లాభపడతాయని ఆయన అన్నారు. ఒలింపిక్స్ నిర్వహణతో క్రీడాకారులతో పాటు ప్రపంచం నలుమూలల నుంచీ అనేక మంది భారత్‌కు వస్తారని తెలిపారు.



2

### అమెరికా రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ యువకుడి దుర్మరణం

- చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాజిద్ మృతి
- వాజిద్ స్వస్థలం హైదరాబాదులోని ఖైరతాబాద్ ఎంఎస్ మక్తా
- నాలుగేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన యువకుడు

### మహా కుంభమేళాలో తొక్కిసలాట..

**- మృతుల సంఖ్య 30...**



- మహా కుంభమేళాలో విషాద ఘటన
- తొక్కిసలాటలో ప్రాణనష్టం
- సంగమం వద్ద స్నానాలు ఆచరించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు
- బారికేడ్లు విరిగిపోవడంతో తొక్కిసలాట

ప్రెస్ మీట్ లో వివరాలు తెలిపిన డీఐజీ

2

### ఇస్రో వందో ప్రయోగం విజయవంతం..


- నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్‌వీ-ఎఫ్15
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్‌వీ



2

### తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు..

- గత ప్రభుత్వ హయాంలో ప్రముఖుల ఫోన్ల ట్యాపింగ్
- త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఫోన్‌పై నిఘా
- ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు ఆధారాలు
- వెలుగులోకి మరిన్ని దారుణాలు...



2

### ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల**

ఫిబ్రవరి 27న పోలింగ్

- మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు
- తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు





న్యూఢిల్లీ,జనవరి29,(నిజం చెపుతాం) ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి.

➢ మిగతా 2వ పేజిలో..

### వెల్‌డన్ త్రిష గొంగిడి..

### యువ మహిళా క్రికెటర్‌కు కేటీఆర్, హరీశ్ రావు అభినందనలు

- అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సెంచరీ చేసిన తొలి క్రికెటర్‌గా త్రిష గొంగిడి రికార్డు
- తెలంగాణ క్రికెటర్ అద్భుత ప్రదర్శన పట్ల కేటీఆర్, హరీశ్ రావు హర్షం

త్రిష తర్వాతి తరానికి ఆదర్శం



2

హైదరాబాద్,జనవరి29,(నిజం చెపుతాం) అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సెంచరీ చేసిన తొలి మహిళగా తెలంగాణ అమ్మాయి త్రిష గొంగిడి రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. త్రిష అద్భుత ప్రదర్శన పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. అండర్ 19 మహిళల ప్రపంచకప్‌లో అద్భుతమైన ఫీట్ సాధించిందని కొనియాడారు. దేశ గౌరవాన్ని పెంచడంతో పాటు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో మార్మోగేలా చేశావని ప్రశంసించారు. భవిష్యత్‌లో టీమిండియా మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చూస్తామని ఆశిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

### లాభాల్లో ముగిసిన మార్కెట్లు...

- రోజంతా మొత్తం లాభాల్లో కొనసాగిన మార్కెట్లు
- 631 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 205 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ



### సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

- రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డుల అంశంపై లేఖ
- అర్హులందరికీ పథకాలు అందకపోవడం దారుణమని వ్యాఖ్య
- ఇచ్చిన వాగ్దానాలలో ఒక్కటీ అమలు కాలేదన్న బండి సంజయ్



హైదరాబాద్,జనవరి29,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డుల అంశంపై ఈ లేఖ రాశారు. అర్హులందరికీ పథకాలు అందకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70 లక్షల మంది రైతులు ఉంటే, ఇప్పటి వరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 10 లక్షల మంది వరకు వ్యవసాయ కూలీలు ఉన్నారని, కానీ 9 లక్షల 79 వేల మంది ఖాతాల్లో ఇప్పటిదాకా డబ్బులు వేయలేదని ఆయన విమర్శించారు.

### వేరుశనగ రైతుల ఆందోళన కనిపించడం లేదా?...

**కాంగ్రెస్ పాలన రైతుల పాలిట శాపంగా మారింది**



- వేరుశనగ రైతులకు గిట్టుబాటు ధరను కల్పించాలని డిమాండ్
- మార్కెట్ యార్డుల్లో వ్యాపారుల ఆగడాలను అరికట్టాలన్న కవిత
- సరైన దిగుబడి లేక ఇబ్బంది పడుతున్న వేరుశనగ రైతులు

**- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత..**

హైదరాబాద్,జనవరి29,(నిజం చెపుతాం) సరైన దిగుబడి లేక ఇబ్బంది పడుతున్న వేరుశనగ రైతులకు గిట్టుబాటు ధర కూడా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. వేరుశనగ రైతుల ఆందోళన మీకు కనిపించడం లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారూ? అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం, మరోవైపు వ్యాపారుల మోసం వల్ల రైతుల ఆందోళనతో మహబూబ్ నగర్ జిల్లా అట్టుడుకుతోందని అన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..

# ఫిబ్రవరి 10 లోగా కొత్త టూరిజం పాలసీని సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

**మొదటిపేజీ తరువాయి..**

ఇందిరా పార్క్, సంజీవయ్య పార్క్, ఎన్టీఆర్ పార్క్‌లను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. సింగపూర్ తరహా ఎకో టూరిజం విధానాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్రానికి మరింత గుర్తింపు, ఆదాయం వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సీఎం అన్నారు.

# అమెరికా రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ యువకుడి దుర్మరణం

**మొదటిపేజీ తరువాయి..**

వాజిద్ అనే యువకుడు మృతి చెందాడు. నగరంలోని ఖైరతాబాద్ ఎంఎస్ మక్తాకు చెందిన మహమ్మద్ వాజిద్ ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికాకు వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాజిద్ మృతి చెందాడు. వాజిద్ మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వాజిద్ గతంలో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ డివిజన్ యువజన నాయకుడిగా పని చేశాడు. ఎన్నారై కాంగ్రెస్ మైనార్టీ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. సికింద్రాబాద్ ఎంపీ అనిల్ కుమార్, పలువురు నాయకులు అతని కుటుంబాన్ని పరామర్శించారు.

# కుంభమేళా తొక్కిసలాట మృతుల సంఖ్య 30...

**మొదటిపేజీ తరువాయి..**

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో విషాద ఘటన చోటుచేసుకోవడం తెలిసిందే. గత అర్ధరాత్రి తర్వాత జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మౌని అమావాస్య కావడంతో త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించేందుకు భక్తులు పోటెత్తారు. బారికేడ్లు విరిగిపోవడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగి ప్రాణనష్టం జరిగింది. అయితే, దీనికి సంబంధించి ఇప్పటివరకు మృతుల సంఖ్యపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో, మహాకుంభ్ కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్న డీఐజీ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కుంభమేళా తొక్కిసలాట ఘటనలో 30 మంది మృతి చెందారని వెల్లడించారు. 60 మంది గాయపడ్డారని తెలిపారు. మృతుల్లో 25 మందిని గుర్తించామని, మరో ఐదుగురి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. అర్ధరాత్రి ఒంటి గంట నుంచి 2 గంటల మధ్య ఈ తొక్కిసలాట జరిగిందని డీఐజీ పేర్కొన్నారు. బారికేడ్ల ధ్వంసం వల్లే తొక్కిసలాట జరిగిందని వివరించారు. ప్రజలు వివరాలు తెలుసుకునేందుకు '1920' హెల్ప్ లైన్ నెంబరును అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఇవాళ కుంభమేళాకు వీఐపీలను ఎవరినీ అనుమతించడం లేదని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు..

**- ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్టు ఆధారాలు**
**కీలక నిందితుడి ఫోన్ విశ్లేషణతో వెలుగులోకి మరిన్ని విషయాలు- మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త విషయం వెలుగు చూస్తోంది. త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేసిన విషయం ఇటీవల బయటపడి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ విషయం మరువక ముందే, ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు తాజాగా వెల్లడైంది. వీరిలో ఒక మహిళా న్యాయమూర్తి కూడా ఉన్నారు. తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు నేతృత్వంలోని ముఠాలోని కీలక నిందితుడి సెల్‌ఫోన్‌ను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) విశ్లేషించగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.నిందితుల ఫోన్లలో ఇద్దరు న్యాయమూర్తుల ఫొటోలతో పాటు వారి పూర్తి ప్రొఫైల్స్ ఉన్నాయి. వారు ఎక్కడ జన్మించారు? ఎక్కడ చదువుకున్నారు? కుటుంబ సభ్యుల వివరాలు, ఉద్యోగ ప్రస్థానం వంటి విషయాలు కూడా అందులో ఉన్నాయి. వారి నంబర్ల కాల్ డీటైల్ రికార్డ్స్ (సీడీఆర్)తో పాటు ఇంటర్నెట్ ప్రోటోకాల్ డిటైల్ రికార్డ్స్ (ఐపీడీఆర్)ను కూడా నిందితుడు సేకరించినట్లు గుర్తించారు. అంతేకాకుండా, వాయిస్ కాల్స్, మెసేజ్‌లు, ఇంటర్నెట్ బ్రౌజింగ్, ఈ మెయిల్స్, చాట్, వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్స్ వంటి వివరాలను తెలుసుకోవడానికి నిఘా పెట్టినట్లు కూడా తేలింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చి కలకలం రేపింది. పలువురు ప్రతిపక్ష నేతలు, హైకోర్టు న్యాయమూర్తితో పాటు ఆయన భార్య ప్రొఫైల్‌ను కూడా నిందితులు రూపొందించి వారి సెల్‌ఫోన్లపై నిఘా ఉంచిన విషయం బయటపడింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ఇప్పుడు మరో ఇద్దరు న్యాయమూర్తులపై నిఘా పెట్టిన వ్యవహారం వెలుగులోకి వచ్చి కలకలం రేపుతోంది.

# ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

# ఇస్రో వందో ప్రయోగం విజయవంతం..

**మొదటిపేజీ తరువాయి..**

**- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం**

**- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 15).. తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు.కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

# వెల్‌డన్ త్రిష గొంగిడి.. యువ మహిళా క్రికెటర్‌కు కేటీఆర్, హరీశ్ రావు అభినందనలు

**మొదటిపేజీ తరువాయి..**

**- టీమిండియా మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చూస్తామని ఆశిస్తున్నానన్న కేటీఆర్**

**- తర్వాతి తరానికి త్రిష రోల్ మోడల్‌గా నిలుస్తుందన్న హరీశ్ రావు**

**- త్రిష తర్వాతి తరానికి ఆదర్శం: హరీశ్ రావు**

మూడు కీలక వికెట్లతో పాటు 110 పరుగులతో త్రిష అద్భుతంగా రాణించిందని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశంసించారు. ఆమె అద్భుత ప్రదర్శన అందరినీ గర్వపడేలా చేసిందని పేర్కొన్నారు. ఔత్సాహిక మహిళా క్రికెటర్లకు ఆమె స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. తర్వాతి తరానికి త్రిష రోల్ మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.కాగా, గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేసియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష 59 బంతుల్లోనే అజేయంగా 110 పరుగులు చేసింది. ఇందులో 13 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. 53 బంతుల్లోనే సెంచరీ బాదిన త్రిష ఈ టోర్నీ చరిత్రలోనే మొట్టమొదటి శతకం చేసిన క్రికెటర్‌గా రికార్డుకెక్కింది.

# విశ్వకర్మ పథకం కిట్ల పంపిణీ...

**- అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్ నేతృత్వంలో కార్యక్రమం**



మిర్యాలగూడ జనవరి 29 (నిజం చెపుతాం న్యూస్)నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా చేతి వృత్తుల వారికి ఆర్థికంగా అభివృద్ధి కల్పించేందుకు ఉచిత శిక్షణతో పాటు అవసరమైన పనిముట్లను అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు బీజేపీ విశ్వకర్మ పథకం అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్ ఆధ్వర్యంలో వెంకటాద్రిపాలెం, తుంగపాడు గ్రామాల్లో లబ్ధిదారులకు కిట్ల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు అంబటి కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దాసరాజు నరేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులు నాగాచారి, ఉపేందర్, సురేందర్, యాదగిరి, వినయ్లకు పనిముట్ల కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా సంప్రదాయ చేతివృత్తులను ప్రోత్సహిస్తూ, వాటిని ఆధునికతతో మిళితం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా వేలాది మంది వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో వృత్తుల పునరుద్ధరణకు ఇది దోహదపడుతోందని అన్నారు.కార్యక్రమంలో చెన్ను నర్సిరెడ్డి, ఫణిందర్ రెడ్డి, శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్



నకిరేకల్ జనవరి 29( నిజం చెప్తాం )నార్కట్పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన తాజా మాజీ అవార్డ్ నెంబర్ ఈరోజు మంద దశరథ ( 35) అకాల మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వాళ్ల కుటుంబానికి ఓదార్పు వారి దహన దహన సంస్కారాలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ మరియు తాజా మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజు యాదవ్ శివశంకర్ మంద మహేష్ బాకీ యాదగిరి పరుషరాములు నల్లారి కృష్ణ మద్రి సత్యనారాయణ శివశంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# పథకాల అమలులో పారదర్శకత పాటించాలి





**- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ, జనవరి 29(నిజం చెపుతాం న్యూస్ మిర్యాలగూడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, లబ్ధిదారుల ఎంపికలో పూర్తిగా పారదర్శకత పాటించాలని సూచించారు.ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన జరుగుతోందని అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే, గతంలో ఉపాధి హామీ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో 20 రోజుల పని దినాలు లేక, కూలీలు ఆత్మీయ భరోసా నుంచి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, ఇకముందు ఉపాధి హామీ సిబ్బంది వందరోజుల పని దినాలు కూలీలకు కల్పించాలని స్పష్టంగా ఆదేశించారు. అనంతరం మండల పరిషత్‌లో ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరయ్యే ఇంటి నమూనా నిర్మాణాన్ని చేపట్టి, 40 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నమూనా ఇంటిని చూసి నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన పెంచుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. పథకాల అమలులో ప్రభుత్వం మచ్చ తెచ్చుకునేలా ఎలాంటి తప్పిదాలకు పాల్పడినా అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిజమైన అర్హులకు పథకాలు లబ్ధి చేకూరేలా పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు.

# అయ్యప్ప స్వామి ఆలయం లో అన్నదానం



ఆలేరు జనవరి 29 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరి హరి పుత్ర అయ్యప్ప స్వామి ఆలయం వద్ద అమావాస్య ను పురస్కరించుకొని బుధవారం నాడు అన్నదాన కార్యక్రమన్ని దివిజ ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశి క్రిష్ణ రెడ్డి నిర్వహించారు.ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.భక్తులు తమకు అనుకూలంగా ఉన్న రోజు అన్నదాత కోసం భాగస్వామ్యం కావాలని కోరారు.స్వామి కృప,శుభాలు కలగాలని బుధవారం అయ్యప్ప పూజలు చేశారు.ఆలయం లో గోమాత గ్రాసం కు సహకరించాలని ఆయన అన్నారు.

# కేటీఆర్ దగుల్బాజీ మాటలు మానుకోవాలి...

**- డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక**



మిర్యాలగూడ జనవరి 29 (నిజం చెపుతాం న్యూస్)రాష్ట్రంలో రైతుల ఆందోళనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా దగుల్బాజీ మాటలేనని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, "పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకుతిన్న తండ్రి కొడుకులు ఇప్పుడు రైతుల కోసం మాట్లాడటం హాస్యాస్పదం" అని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు మంత్రులను విమర్శించే స్థాయి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు."ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ భరోసా వంటి పథకాలను పేదలకు అందించడంతో పాటు, ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే పాలనను కాంగ్రెస్ కొనసాగిస్తోంది" అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాసంక్షేమ పనులు జీర్ణించుకోలేక కేటీఆర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.కేటీఆర్ అసత్య ఆరోపణలను మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెబుతారని కేతావత్ శంకర్ నాయక్ హెచ్చరించారు.

## చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



**- జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎర్రోజు యజ్ఞమాచారి**

**- జిల్లా సహాయ కార్యదర్శిగా గంగాపురం కాటంరాజు గౌడ్**

చౌటుప్పల్,జనవరి 29(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ బాంకెట్ హాల్ బుధవారం చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఫోటోగ్రాఫర్ సంక్షేమానికి నూతనంగా ఉపాధ్యక్షులుగా ఎర్రోజు యజమాచారి,జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటంరాజు గౌడ్ సలహాదారులుగా విశ్వనాధ్ చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు తంబరేణి రవీందర్,మండల అధ్యక్షుడు తొర్పునూరి సాయిలు గౌడ్,ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి,కోశాధికారి వనం ఋషి మరియు తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## భేటీ బచావో బేటి పడావో శతాబ్ది ఉత్సవాలు

తుర్కపల్లి, జనవరి 29(నిజం చెపుతాం) : బేటి బచావో బేటి పడావో శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా సాధికారిక బృందం, జిల్లా మహిళా శిశు , వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్టులు భార్గ, నికిత లు మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన పిసిపిఎన్డిటి చట్టాలు, లింగ వివక్షత, గృహహింస చట్టాలు, మహిళా ఆర్థిక అభివృద్ధి ,సుకన్య సమృద్ధి యోజన పథకం ,మహిళా సంఘాల యొక్క ప్రయోజనాలు, పి ఎంఈజిపి పథకాల గూర్చి వివరించారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు181,1098 ,వృద్ధులకు 14567 సైబర్ క్రైమ్ 1930 గురించి తెలిపారు. ఆడబిడ్డ పుట్టిన సందర్భంగా జన్మించిన పాప పేరు పై ప్రతి ఒక మొక్కను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని ,ఎంపీహెచ్ఏ జానీ పాషా, అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, తోట భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు వరమ్మ ,వరలక్ష్మి, బాలింతలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

## దొంతిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



మోటకొండూరు: జనవరి 29(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలోని దొంతిరి ఫౌండేషన్ చైర్మన్ దొంతిరి నీరజ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వారి కుమారుడు కీర్తిశేషులు దొంతిరి కార్తీక్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన క్యాలెండర్ ను బుధవారం మోటకొండూరు పట్టణ కేంద్రంలో ఫౌండేషన్ జిల్లా ఇంచార్జి భాస్కరుని రఘునాథ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల గ్రామీణ ప్రాంతాల్లో రానున్న రోజుల్లో దొంతిరి ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవలను అందిస్తామని తెలియజేశారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని కలసిన గాదె సైన్యం



బాపట్ల (నిజం చెపుతాం) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కృష్ణా ప్రకాశం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ వైవి సుబ్బారెడ్డి గారిని తాడేపల్లి లోని వారి క్యాంపు కార్యాలయం నందు కలసి ప్రస్తుతం బాపట్ల నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు గురించి తెలియజేయగా అన్ని విషయాలు విని నియోజకవర్గ పరిస్థితుల గురించి నిశితంగా పరిశీలిస్తున్నామని పార్టీ బలోపేతానికి అందరూ కలిసి శక్తి వంచన లేకుండా పనిచేయాలని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో జరిగే అవకతవకలను విచారణ జరిపించాలి

**- జూకంటి పాల్**

ఆలేరు జనవరి 29 (నిజం చెపుతాం)వ్యవసాయ కార్మిక సంఘం మండల ముఖ్య సభ్యుల సమావేశం ఎస్ రెడ్డి భవన్ లో బొమ్మకంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి కార్మికులను భరోసాగా ఉండేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు హస్తం నేతల పాలు చేస్తున్నారని ఆరోపించారు.ఆయా జిల్లా కలెక్టర్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో అవకతవకలు జరిగాయని ఈ అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి అసలైన నిరుపేదలకు పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామాన్ని మరల సర్వే చేయాలని,గతంలో పట్టణంలో ఉన్నవారికి ఇండ్లు ఇవ్వడం జరిగింది.దీనికి సంబంధించిన అధికారి ప్రసాద్ సరియైన సమయంలో ఎంక్వయిరీ చేయలేదని,అన్ని గ్రామాల్లో ఉన్నవారికి ఇల్లు వచ్చాయని,ఉన్నవారికే రేషన్ కార్డులు వచ్చాయని,ఉపాధి హామీ పనిలో వచ్చే పని చేసిన వారికి సెంటు భూమిలేని వారికి 12 వేల రూపాయలు ఇవ్వాలని,దీనితో పాటు భూములు ఉన్న వారికి కూడా ఈ పథకంలో పేర్లు జోడించారు.వెంటనే అర్హులను గుర్తించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గ్యార అశోక్,వ్యవసాయ



కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు గ్యార భాస్కర్,పొన్నం లక్ష్మయ్య,లాజరస్ ఇసాక్,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులకు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 29(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం రోజు నూతన మండల అధ్యక్షులకు మున్సిపల్ కౌన్సిలర్ బాధ్యత ముగించుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...ప్రజా క్షేత్రంలో పోరాడి విజయం సాధించి ఐదు సంవత్సరాలు సేవ చేసిన బిజెపి పార్టీ కౌన్సిలర్ల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రేపు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మండల ప్రాంతా గ్రామాల్లో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలతో పాటు మనం అందరం కలసి పట్టు కొమ్మలుగా పని చేసి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేముల అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శులు చంద మహేందర్ గుప్తా ఉట్కూర్ అశోక్ గౌడ్,కిసాన్ మోర్చా రాష్ట్ర




ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీను,జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పన్నల చంద్రశేఖర్ రెడ్డి,కార్యదర్శులు యాదిరెడ్డి,వైజయంతి,స్టేట్ కౌన్సిల్ నెంబర్ ఏలే చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షురాలు మాధురి,యువ మోర్చా




జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,ఓ.బిసి మోర్చా జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కీర్ రాజేందర్ రెడ్డి,వివిధ మండలాల నూతన అధ్యక్షులు,జిల్లా కౌన్సిల్ మెంబర్లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు ఆర్థిక సహాయం

చౌటుప్పల్ జనవరి 29(నిజం చెపుతాం): రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిల్ల మారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయల నగదును ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం,ట్రస్టు సభ్యులు నల్ల నరసింహ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊదరి నరసింహ,ఎరగోని లింగస్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు బండమీది ఎల్లయ్య,బండమీది వెంకటేశం,కళ్లెం దయాకర్ రెడ్డి,సుర్కంటి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తీవ్ర అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు రాజవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం...**

లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పుర్రు ముత్తయ్య తీవ్ర అనారోగ్యం తో ఉండగా వారికి కూడా



రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వేల రూపాయల నగదును అందజేశారు. అదేవిధంగా లింగారెడ్డిగూడెం గ్రామానికే చెందిన సుర్కంటి కేశవరెడ్డికి 10వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుర్కంటి వెంకట్ రెడ్డి,మాజీ కౌన్సిలర్



కోరగాని లింగస్వామి,ఊదరి యాదయ్య,ఆరుట్ల యాదయ్య,బోదుల శంకరయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అనంతరం ట్రస్టు కార్యదర్శి ఎంఏ ఖయుం మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాజీవ్ స్మారక ట్రస్టు అండగా ఉంటుందని తెలియజేశారు.

## జర్నలిస్టులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి

**- తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ డిమాండ్**


యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 29(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో టీజేయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు



మరియు అనారోగ్యబారిన పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వార మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిజెయు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,టీజేయు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత పాల్గొన్నారు.

## ఎక్సైజ్ జిల్లా సూపర్డెంట్ సైదులు ను ఘనంగా సన్మానించిన మోకు దెబ్బ జిల్లా కమిటీ సభ్యులు

ఆలేరు జనవరి 29 (నిజం చెపుతాం) య ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్ సైదులు సార్ ను ఘనంగా సన్మానించిన గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) జిల్లా కమిటీ.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ములుగురియాకయ్య గౌడ్,యాదాద్రి జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్,బండి సత్యనారాయణ గౌడ్,కోశాధికారి కోల శ్రీశైలం గౌడ్,శారాజిపేట గౌడ సంఘం అధ్యక్షులు దూడల లక్ష్మణ్ గౌడ్,మాజీ అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్,మాజీ అధ్యక్షులు



దూడల బిక్షపతి గౌడ్,ప్రధాన కార్యదర్శి దూడల వీరస్వామి గౌడ్,మాజీ ఉపాధ్యక్షులు మొరిగాడి ఉప్పలయ్య గౌడ్,దూడల రాజశేఖర్ గౌడ్,దూడల వెంకన్న గౌడ్,దూడల శ్రీధర్ గౌడ్,దూడల సంతోష్ గౌడ్,దూడల వేణు గౌడ్,మొరిగాడి శీను గౌడ్,దూడల వేణు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలి



మోటకొండూర్: జనవరి 29(నిజం చెపుతాం) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న్ని బ్బంది.ఏపీవో,టి.ఏలు,ఈసీ,సి ఓలు,ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వేతనాలు వెంటనే మంజూరు చేయాలని ఈ.జి.ఎస్ సిబ్బంది మోటకొండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇందిరకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలోఏపీఓఅరుణకుమారి,ఈసిగోవర్ధన్,టి.ఏలుమంగచంద్రమోహన్,స్వామి,కంప్యూటర్ఆపరేటర్లుసిద్ధిమల్లేష్,అలివేలు,ఫీల్డ్అసిస్టెంట్లు రమేష్,యాకూబ్,సిద్దిరాజ్,పుష్ప,పద్మ,ఉపేంద్ర,శ్రీశైలం,శేఖర్ రెడ్డి ఆనంద్ తదితరులు పాల్గోన్నారు.

# సమాజ సేవలో మాజీ సైనికులు

## - ముందుండటంఅభినందనీయం....తాండ్ర సాంబశివరావు




బాపట్ల (నిజంచెపుతాం)విజయనగరానికి చెందిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు మాజీ సైనికులు పి మన్మథ రావు వయసులో చిన్న వాడు అయినప్పటికీ సమాజ సేవలో ముందుదటం అభినందనీయం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు కొనియాడారు. భారతదేశానికి రక్షణ వలయంగా సేవలు అందిస్తున్న త్రిదళాలలో ఒకటైన నావికా దళం నుండి రిటైర్మెంట్ అయిన తరువాత కూడా బాధ్యత కలిగిన మాజీ సైనికుడిగా సమాజ సేవ ను కొనసాగిస్తూ తమ నేతాజీ మాజీ సైనిక సంఘం యొక్క వార్షికోత్సవం దినోత్సవం సందర్భంగా 24 వ సారి రక్త దానం చేయటం స్ఫూర్తి దాయకం అని కొనియాడి, ప్రతి ఒక్కరూ మాజీ సైనికుడు మన్మథరావును ఆదర్శంగా తీసుకోవాలి అని ఎంపీటీసీ తాండ్ర సూచించారు. విజయనగరంలోని యూత్ హాస్టల్ లో మాజీ సైనికులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా 24 వ సారి రక్త దానం చేసిన మాజీ సైనికుడు పి మన్మథ రావు కు విజయ బ్లడ్ సెంటర్(విజయనగరం) వారిచే జారి చేయబడిన ప్రశంసా పత్రాన్ని అందజేసి మెమోంటో తో సత్కరించారు.

# బాలికల రక్షణ మరియు సంక్షేమం కమిటీ మొదటి సమావేశం

ఆదోని జనవరి 29 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అమరావతి నగర్ 35వ వార్డులో బాల్య వివాహాల నిర్మూలన, బాలికల సంరక్షణ కోసం 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అధ్యక్షతన సచివాలయ మహిళా సంక్షేమ కార్యదర్శి పవిత్ర ఆధ్వర్యంలో మొదటి సమావేశం ఏర్పాటుచేసుకుని 35వ వార్డులో చిన్న వయసులో ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయడం, ఆడపిల్లలను బడికి పంపకుండా కూలీ పనులకు పంపించడం చాలా ఎక్కువగా ఉన్న విషయాలపైన బాలికల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రస్తుత నాగరిక ప్రపంచంలో బాలికలు తమ జీవితాన్ని వారి పిల్లల జీవితాలను తీర్చిదిద్దుకోవడానికి చదువు యొక్క అవసరాన్ని తెలియచేయడమే కాకుండా చిన్న వయసులో ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయడం వల్ల వివాహానంతరం వచ్చే సంసారం, సంతానం వల్ల కలిగే ఇబ్బందులు మొదలగు విషయాలపైన ప్రతి 15రోజులకు ఒకసారి తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని మొదటి సమావేశములో తీర్మానం చేయడమైనదని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ మా వార్డులో నిరక్షరాస్యత ఎక్కువగా ఉండడం వలన ఆడపిల్లల తల్లిదండ్రులకు సరియైన అవగాహన లేకపోవడం వలన పదమూడు, పదునాలుగు సంవత్సరాలలో పెళ్ళిళ్ళు చేస్తున్నారని అందువల్ల ఆడపిల్లల చిన్న వయసులోనే గర్భధారణ జరగడం, తద్వారా ప్రసవసమయములో చాలా మంది రక్తహీనత వలన ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ప్రాణాలు కోల్పోతున్నారని వీటన్నింటికీ మా చేతనైన పరిష్కారం చూపడము కోసము మేము ఈ కమిటీ చేసుకున్నామని తెలిపారు. ఈ కమిటీలో హైస్కూల్ టీచర్ ప్రసన్నకుమారి,ఏఎన్ఎం ఈరమ్మ, అంగన్వాడీ సూపర్ వైజర్,వసంతమ్మ, సామాజిక కార్యకర్త మరియు కవయిత్రి జంగం స్వయంప్రభ, అంగన్వాడీ కార్యకర్తలు గ్రేసమ్మ, శ్యామల, పొదుపు ఆర్పీలు, ఫాతిమా, కళావతి యశోద,షాబీర మొదలైన వారిని సభ్యులుగా పనిచేయుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని వెల్లాల లలితమ్మ తెలిపారు.



# కాకినాడలో దేవతా విగ్రహాల పరిరక్షణ వహించాలి

## - పౌరసంక్షేమసంఘం





కాకినాడ, జనవరి 29 (నిజం ప్రతినిధి):కాకినాడ సిటీ రూరల్ ప్రాంతాల్లో ఆకర్షణీ యత కోసం ఏర్పాటు చేసిన దేవతావిగ్రహాల పరిరక్షణ పట్ల దేవాదాయ శాఖ పరిరక్షణ బాధ్యత వహించాలని పౌర సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ప్రముఖ పురాతన క్షేత్రమైన సర్పవరం భావన్నారాయణ స్వామి ఆలయం రహదారిలో డివైడర్స్ నడుమ నిలిపిన దశావతార విగ్రహాలు కళావిహీనంగా శిథిలమై కాళ్ళు చేతులు విరిగిపోయాయని శంఖు చక్రాలు దిగబడిపోయి వున్నాయని వాటిని చెత్తా చెదారాలు మద్యం ఖాళీ సీసాల నడుమ వుంచడం మంచి విధానం కాదన్నారు. క్షేత్రానికి వచ్చే భక్తులకు ఈ దుస్థితి మనోవేదన కలిగిస్తున్నదన్నారు. నారద ముక్తి సరస్సు లో నీరు నాచు పట్టి ఆకుపచ్చ రంగులో వుండడం వలన అనారోగ్యకారకంగా వుందన్నారు. కాకినాడ సిటీ త్రిపుర సుందరి కోనేరు ఆవరణలో 8దేవతా శక్తి స్వరూప శిలా విగ్రహల కు ఆగమ శాస్త్ర పూజా విధాన ఆరాధన పరిరక్షణ లేకుండా మున్సిపాలిటీ చెత్తలకు ఆజ్యంగా వదిలేసారన్నారు. ఇక్కడి నైరుతిలో నాగశివలింగం అపహరణకు గురైన ప్పటికీ జిల్లా గ్రీవెన్స్ సమాధానం లేదన్నారు. ఎఫ్ ఐ ఆర్ రిపోర్టు విచారణ నివేదిక ప్రకటించలేదన్నారు. త్రిపుర సుందరి కోనేరును ఆధ్యాత్మిక పార్కుగా అభివృద్ధి చేయకుండా శివుని విగ్రహం వద్ద మొక్కలు అమ్ముకునే నర్సరీ ఏర్పాటు చేసారన్నారు. గ్రీనరీ గార్డెన్ నిర్వహణ మొక్కలు నాటించే ప్రక్రియ వాకింగ్ ట్రాక్ పునరుద్దరణ చేపట్ట లేదన్నారు. త్రిపుర సుందరి ఆలయ అధికారులు సంబంధం లేదన్నట్టుగా పట్టించు కోవడం లేదన్నారు. సర్పవరం భావన్నారాయణ ఆలయ అధికారులు ఇదే రీతిగా శిథిల విగ్రహాల గురించి సంబంధం లేదన్నట్టుగా గాలికి వదిలేసారన్నా రు. మున్సిపాలిటీ ఆర్ అండ్ బి పంచాయతీ ఎండోమెంట్స్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ శాఖలు ప్రభుత్వ పరిధి లో పనిచేస్తున్నందున వీటి నిర్వహణకు వారే బాధ్యత వహించాల న్నారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో తగిన నిర్వహణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

## - డీఎస్పీ రామాంజనేయులు



బాపట్ల (నిజం చెపుతాం)ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అవగాహన కల్పిస్తూ బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల పుర వీధుల్లో భారీ ర్యాలీ.... హెల్మెట్ ధరించి ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ర్యాలీ నిర్వహించిన పోలీసులుఫిబ్రవరి 1 నుండి బాపట్లలో ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, లేకుండా తిరిగితే కేసులు నమోదు చేసి, అపరాధ రుసుం వసూలు చేస్తామని ఈ సందర్భంగా డియస్పి రామాంజనేయులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మరియు రూరల్ సిబ్బంది పాల్గొన్నారు

# బిక్కవోలులో ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనపర్తి సర్కిల్ సి ఐ :- వి ఎల్ వి కే సుమంత్





నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 28 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు బ్రిడ్జి సెంటర్ వద్ద మంగళవారం అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.ఎల్. వి. కే సుమంత్ మరియు బిక్కవోలు ఎస్ ఐ వి.రవిచంద్ర కుమార్ వారి సిబ్బందితో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహన తనిఖీలుచేసి అందులో భాగంగా ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూవాహనాలు నడిపేవారు హెల్మెట్ లు ధరించాలని, 4 వీలర్స్ వాళ్ళు సీట్ బెల్ట్ లు ధరించాలని, ఆటో డ్రైవర్స్ యూనిఫామ్ లు ధరించి, ఇన్సూరెన్స్ లు కలిగిఉండాలని, వారి ఆటో మీద వారి వివరాలు తెలియపరిచేలాగా బోర్డులు పెట్టుకోవాలని సూచించారుముఖ్యంగా కాలేజీలు, స్కూల్స్ వదిలే సమయంలో ఈవ్ టీజింగ్ జరగకుండా ప్రతి స్కూలు, కాలేజీల వద్ద పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలియజేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు పత్రాలు లేనటువంటి వాహనాలని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు ఈ కార్యక్రమంలోఎస్ ఐ వి.రవిచంద్ర కుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు .

# ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు



## - జిల్లా కలెక్టర్ షణ్మోహన్..

కాకినాడ, జనవరి 29 (నిజం ప్రతినిధి):బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేట్లపాలెం హత్య కేసులు సంబంధించి నాయకులు పరామర్శ...




కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం నిజం బ్యూరో( రామరాజు) జనవరి 29:- డిసెంబర్ 15వ తేదీ 2024వ సంవత్సరంలో కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో జరిగినటువంటి హత్య కేసులలో హత్యకు గురి అయినటువంటి కాల్దారి బాధిత కుటుంబికులు, తమ కుటుంబ యాజమానులు హత్యకు గురై మరణించి, కొంతమంది గాయాలపాలు అవ్వడంతో తమ కుటుంబం చిన్నబిన్నమైందని, తమను ఆదుకునే వారే లేరని బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు, తమకు ప్రభుత్వం నుండి గాని ప్రభుత్వ నాయకుల నుండి గాని ఎటువంటి సహాయం అందలేదని. ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను నాయకులు వేడుకుంటున్నారు. ఈ ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను బుధవారం ఉదయం 11 గంటల 30 నిమిషాల సమయంలో సామర్లకోట మండల అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు, వైసిపి మండల అధ్యక్షులు దొరబాబు, కలసి పరామర్శించారు. వారికి న్యాయం జరిగే వరకూ బాధ్యత కుటుంబాలకు అండగా ఉంటామని. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి తమకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్ పర్సన్ మోరంపూడి రమేష్, వేట్లపాలెం రైతు సంఘం ప్రెసిడెంట్ రాయుడు శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు వేగుళ్ల బాబ్జి రాజబాబు రవి కిషోర్లు పాల్గొన్నారు.

# స్కూటీని ఢీ కొట్టిన కారు- చోదకురాలికి తీవ్ర గాయాలు..

తూర్పుగోదావరి జిల్లా(అనపర్తి) జనవరి 29 నిజం చెపుతా న్యూస్ అనపర్తి మండలం రామవరం గ్రామానికి చెందిన కర్రి అలేఖ్య ఈనెల 14వ తేదీన తన అమ్మమ్మ గారి ఇంటికి అనపర్తి వెళు తుండగా పాలమూరు మెయిన్ రోడ్ లో ఎదురుగా కారు అలేఖ్యను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైంది. అనపర్తి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం స్కూటీపై వెళు తుండగా ఏపీ 40 బిఎమ్ 43 43 కారు అతి వేగంతో, నిర్లక్ష్యంగా, హారన్ కొట్టకుండా, వచ్చి ఢీకొట్టడంతో అలేఖ్య రోడ్డుపై పడిపోయింది. తలకు, దవడ ఎముకలకు, ఎడమ చేతికి తీవ్ర గాయాలు కావడం జరిగింది. గాయాల పాలైన అలేఖ్యను రోడ్డుపై వెళ్తున్న బాటసారులు, పరిసరస నివాసులు చూసి ప్రాథమిక వైద్యానికి అనపర్తి సిహెచ్సికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం రాజమండ్రిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించడం జరిగింది. గాయల పాలైన అలేఖ్య పరిస్థితి ఆందోళనగా మారింది. యాక్సిడెంట్ జరిగిన పరిసరాల్లో ఉన్న సిసి ఫుటేజ్ ఆధారంగా బాధితురాలు భర్త కర్రి పేర్రెడ్డి అనపర్తి పోలీసులు ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదును పరిశీలించి పరిసరాలను, బాధితురాలని విచారించి కేసు నమోదు చేసినట్లు అడిషనల్ ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## నిరుద్యోగ యువతీ,యువకులకు సువర్ణావకాశం




బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యం లో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండషన్ సౌజన్యంతో ఈ నెల 31వ తేదీ న బాపట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ,యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించబడును. 50కి పైగా కంపెనీలు, 1000కి పైగా ఉద్యోగ అవకాశాలు.. అర్హత 10వ తరగతి నుండి పిజి వరకు, జాబ్ మేళా కు వచ్చేవారు ఆధార్ కార్డు,పాస్ పోర్ట్ సైజు ఫోటో , విద్యార్హత సర్టిఫికెట్లు తీసుకురావలెను. రిజిస్ట్రేషన్ ఉచితం, స్థలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎజి కాలేజీ ఎదురు, సూర్యలంక రోడ్డు, బాపట్ల, రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించండి : 8500015566,8179192707.లేదా క్రింద ఇవ్వబడిన లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు మరియు పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన ఆఖరి తేదీ 30-01-2025 వరకు మాత్రమే

# ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీకు లేదు సంవత్సరం పూర్తి కాకుండానే అన్ని పథకాలు ఇస్తాం

### - జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్,రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు.



కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు)జనవరి 29 స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసిపి నేత ఒమ్మి రఘురాం విమర్శించినందుకు వివరణ ఇచ్చిన టిడిపి నేతలు . ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పై అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంతో పరుగులు పెట్టిస్తున్నారని ముఖ్యంగా అవ్వ తాతలకు పింఛన్ ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచి అందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. జగన్ అవ్వ తాతలను మోసం చేస్తూ 2000 రూపాయలు పింఛన్ 3000 చేస్తానని ఐదు సంవత్సరాల కాలం సంవత్సరానికి250 రూపాయలు చొప్పున పెంచి మోసం చేయటం నిజం కాద అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఉచిత గ్యాస్ పథకాన్ని అందిస్తున్నారని ఉగాదికి ఉచిత బస్సు, విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి తల్లికి వందనం ఇలా అన్ని పథకాలు సంవత్సర కాలం పూర్తి అయ్యేసరికి అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేదని రోడ్లకు మరమ్మత్తులు చేయలేని దుస్థితి ఉండేదని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు మరమ్మతులు చేయటమే కాకుండా సిమెంట్ రోడ్లు వేయిస్తున్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సిమెంట్ రోడ్లు డ్రైన్లు వేసేందుకు కోట్లాది రూపాయలు నిధులు తీసుకొస్తున్నారని పుష్కర ఎత్తిపోతల పథకం ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నారని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని ఆధునికరించడమే కాకుండా పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తారని వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్వీర్యం చేయాలని చూశారని చంద్రబాబు నాయుడు అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు నిధులు తీసుకొస్తున్నారని అన్నారు. మీ పార్టీలో పనిచేసిన నాయకులందరూ పార్టీని విడిచి వెళుతున్నారంటే ఒక్కసారి పార్టీ పరిస్థితి ఏంటో నీకు అర్థమవడం లేదా అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, పాతం శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## పందలపాకలో వివాహిత అనుమానస్పద మృతి



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 29 తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం పందలపాకలో వివాహిత అనమానస్పద మృతి చెందింది.అనపర్తి సి.ఐ తెలిపిన వివరాలు ప్రకారం కూరుపూడి లలితశ్వేరి అనే మహిళ భర్త రాజుతో కలిసి పందలపాక గ్రామంలో వెలమపేటలో నివసిస్తున్నది.ఆమె స్దానికంగా ఉండే సంచులదుకాణంలో అకౌంట్ంట్ గా పని చేస్తున్నది బుధవారం తెల్లవారు జాము నుంచి ఆమె కనబడకపోవడంతో భర్త,ఆమె తల్లి కలిసి వెతకడం ప్రారంభించారు.అయితే సుమారు 9గంటల ప్రాంతంలో ఆమె పనిచేసే చోటనే అనమానస్పదంగా చనిపోయి ఉన్న లలితశ్వేరి మృతదేహాన్ని గుర్తించి పోలీసులుకు సమాచారం అందించినట్లు తెలియజేసారు.సి.ఐ సుమంత్ మరియు ఎసై రవిచంద్ర ఘటన స్దలానికి చేరుకునిదార్యాప్తు ప్రారంభించారు.డిఎస్పీ విద్య సంఘటన స్దలాన్ని పరిశీలించారు.డ్యాగ్ స్కాడ్ తో తనీఖీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా సి.ఐ మాట్లాడుతూ మృతురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దార్యాప్తు ప్రారంభించామని తొందరలోనే మృతికి గల వివరాలు కనిపెట్టడం జరుగుతుందని తెలియజేసారు.

# జిల్లా వినియోగదారు కమిషన్ న్యాయమైన తీర్పు..

### - వినియోగదారుల కమిషన్ మీడియేటర్ డి. గోపాల్ నారాయణ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 29 (నిజం చెపుతాం)షాద్ నగర్ కు చెందిన సాయి రెడ్డి అనే వ్యక్తి గత సంవత్సరం తన బొలెరో పికప్ వాహనానికి చోళ మండలంలో ఇన్సూరెన్స్ కంపెనీలో ఇన్సూరెన్స్ తీసుకోవడం జరిగింది, తరువాత కొన్ని రోజులకి బొలెరో పికప్ వాహనం యాక్సిడెంట్ కి గురి అయినది అటు ఆక్సిడెంట్ తర్వాత సాయి రెడ్డి అనే వ్యక్తి చోళ మండల ఇన్సూరెన్స్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం అడగగా మీకు ఇన్సూరెన్స్ క్రైమ్ కాదు కారణం అటి వాహనానికి ఫిట్నెస్ అనేది లేదు కనుక అని చెప్పి వివరించారు అందుకు సాయి రెడ్డి గారు ఆలోచించి ధైర్యంగా కన్స్యూమర్ ఫోరంలో కంప్లైంట్ చేయడం జరిగింది,వాళ్లు ఇన్సూరెన్స్ ఇచ్చే సమయానికే అట్టి వెహికల్ కి ఫిట్నెస్ లేదు ఫిట్నెస్ లేని సమయంలోనే ఇన్సూరెన్స్ చేయించారని చెప్పి కన్స్యూమర్ కమిషన్ అయితే ఆశ్రయించారు సదరు జిల్లా వినియోగదారుల కమిషన్ జడ్జి గారు అయినటువంటి అనురాధ మేడం చోళ మండల ఇన్సూరెన్స్ వారినీ మందలించి వినియోగదారునికి న్యాయం చేకూర్చే విధంగా 65000 క్లైమ్ ని వినియోగదారునికి ఫైనాన్స్ వారిచే ఇన్సూరెన్స్ వారిచే ఇప్పించడం జరిగింది అందుకు సహకారం అందించిన వినియోగదారుల కమిషన్ మీడియేటర్ డి గోపాల్ నారాయణ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కొరకై తాము ఎంతగానో కృషి చేస్తున్నామని ఇట్లాంటి వారు తమని ఆశ్రయిస్తే న్యాయం చేకూర్చే విధంగా దళారీ వ్యవస్థ పై పోరాడుతామని చెప్పి తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ నేషనల్ చైర్మన్ బలగం పూర్ణచందర్ గౌడ్ మనోహర్ గౌడ్ పుట్ట చెన్నయ్య బీ శివకుమార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులకి జడ్జి మేడంకి, సూపరిండెంట్ అశోక్ సార్ కి ధన్యవాదాలు తెలియజేశారు

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అండగా ఉంటారు : ఆదూరి విజయ్ కృష్ణ



ఆదోని జనవరి 29 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) ఆదోని జలగర వీధిలోని జరిగిన సిలిండర్ పేలుడు లో దద్దమైన గుడిసెలను స్థానిక బిజెపి నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి సూచన మేరకు ఈ రోజు సంఘటనా స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు, బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే తరపున పరామర్శించామని వారికి అత్యవసరంగా నిత్యవసర సరుకులను అందించామని అన్నారు. ఆదోని తాసిల్దార్ తో ఫోన్ ద్వారా మాట్లాడి బాదిత కుటుంబాలకు వీలైనంత త్వరగా నష్టపరిహారం లేదా ఎమర్జెన్సీ ఫండ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే పార్థసారధి బాధిత కుటుంబాలకు వీలైనంత మేరకు మేలు జరిగే విధంగా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారని తెలిపారు. అంతేకాకుండా బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తామని ఎమ్మెల్యే ఫోన్ ద్వారా తెలియజేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ నార్త్ అధ్యక్షులు మహాదేవ్, బిజెపి నాయకులు రమాకాంత్ శ్రీనివాస ఆచారి, వాల్మీకి సాయి ప్రసాద్, వీరేష్, మధు, అంజయ్, శ్రీకాంత్, కాశి, రాము, మణికంఠ, రత్న బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల లో జరిగే లక్ష డప్పులు-వేల గొంతులసన్నాహక మహాప్రదర్శనకుమిడ్జిల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



మిడ్జిల్ మండల్ జనవరి 29(నిజంచెపుతాం)జడ్చర్ల లో జరిగే లక్ష డప్పులు-వేల గొంతుల సన్నాహక మహాప్రదర్శనకు బయలుదేరిన మిడ్జిల్ మండల ఎమ్మార్పీఎస్నాయకులుఎమ్మార్పీఎస్జిల్లాఉపాధ్యక్షులు పడిగళ్ల సురేష్ మాదిగ అధ్యక్షతనఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతనికై మందకృష్ణ మాదిగ గారు విచ్చేస్తున్న సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా సన్నాక సదస్సుకు జడ్చర్ల కు భారీగా బయలుదేరిన మిడ్జిల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ శశిరేఖ బాలు , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్, బి ఆర్ ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు బీమ్ రాజ్,మాజీ అధ్యక్షులు గణేష్ మాదిగ,డప్పు సంఘ మండల అధ్యక్షులు వంశీ, నాగరాజ్ క్రాంతి, అంజినాయకులు భాస్కర్,కృష్ణ, మహేష్ బాలు, లక్ష్మయ్య, బాల్లయ్య,అంజి, రాజు, చందు,నరేష్, శ్రీకాంత్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## దళితుడిని అవమానించిన స్పందించని అధికారులు




గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 29 బుధవారం (నిజం చెబుతాం)ఈ నెల 26వ తారీఖున గోపాల్పేట్ మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన ఉడుముల యాదగిరి నీ అకారణంగా కులం పేరుతో దూషించి చెప్పులతో కొట్టి పిడుగుద్దులు గుద్దిన అదే గ్రామానికి చెందిన బాపనీ వెంకటయ్య దూళ్ళ పర్వతాలు బాపని బాలపీరు బాపని నరేష్ లపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారిని చట్ట ప్రకారం శిక్షించాలని వెంటనే అరెస్ట్ చేయాలని గోపాల్పేట ఎస్ఐ మరియు వనపర్తి సి ఐ గార్ల ను బాధిత కుటుంబం తో పాటు కలిసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య గారు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు గారు, రాష్ట్ర నాయకురాలు సరళ గారు స్థానిక నాయకులు మదు, నాగరాజు, రవి, గోవిందు, అమ్రేష్, తదితరులు ఈ సందర్భంగా చెన్నయ్య గారు మాట్లాడుతూ చట్ట ప్రకారం దోషులను శిక్షించకుండా బాధితులకు న్యాయం జరగకుండా ఉంటే భవిష్యత్తులో పెద్దఎత్తున పోరాటం చేస్తామని, దళితుల పై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు

## భక్తిగా శివ స్వాములకు అన్నప్రసాద వితరణ - పెద్దాపూర్




వెల్దండ జనవరి 29:(నిజం చెపుతాం) వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శివమాల ధారణ చేసిన శివస్వాములకు, దాతలు కాగుల మల్లేష్ పద్మ దంపతుల సహకారంతో నేటి నుంచి రెండు రోజులపాటు అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, అంజయ్య, సురేష్, గోపాల్, లచ్చిరాం, అల్లాజీ, బన్నీ, నాని, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఏసుప్రభు నామ ధ్యాన మహోత్సవములు



### - ఎంబి వోలివా చర్చ్ చైర్మన్ పిడి. సుకన్య

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 29 (నిజం చెపుతాం వనపర్తి జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్లోని ఎంబి ఆలివ్ చర్చ్ నందు దైవజనులు పి పాల్ కిషోర్ ద్వారా మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులుగా జరుగుతున్న ఏసుక్రీస్తు నామ ధ్యాన మహోత్సవములు విజయవంతంగా జరుగుతున్నాయని క్రైస్తవ సోదరులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతంగా చేయాలని ఏం బి ఒలివ చర్చ్ చైర్మన్ పి డి సుకన్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రీ అంబా రామలింగేశ్వర స్వామివారికి అన్నాభిషేకం- గుండాల...




వెల్దండ జనవరి 29:(నిజం చెపుతాం) వెల్దండ మండల కేంద్రంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అందులో భాగంగా శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకం, తైలాభిషేకం, అన్నాభిషేకం కన్నుల పండుగగా నిర్వహించారు. అభిషేకానంతరం అర్చకులు స్వామివారికి విశేషాలంకరణ చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేయడం జరిగింది.

## హైదరాబాద్ జిల్లా శాఖ వారి సహకారంతో రక్తదాన శిబిరం

**- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్,రెడ్ క్రాస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో**

**- రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 29 (నిజం చెపుతాం)ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం స్థాపించి 72 సంవత్సరాలు పూర్తిచేసుకుని 73 వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భం గా రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ వారి సహకారంతో నెక్లెస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం, ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ వద్ద తేదీ: 30.01.2025 ఉదయం 10:00 గంటలకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు ఎస్. రాములు నాయక్ మరియు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి గార్లు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు కాబట్టి ఈ శిబిరంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు, అభిమానులు, యువత పాల్గొని విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా శాఖ కోరుకుంటుంది.హైదరాబాద్ జిల్లా శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

## ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నూతన కమిటీ ఎన్నిక




ఇల్లంతకుంట జనవరి 29(నిజం చెపుతాం ) ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట మోడల్ కళాశాల లో మండల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని మండలంలోని గురుకుల పాఠశాలకు పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి,కేజీబీవీ పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఎస్సి హాస్టల్ కి పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా మండలంలోవిద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మానాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహాసభలుఉపయోగపడతాయని అన్నారు. ఇట్టి మహ సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నూతన మండల అధ్యక్షులుగా బండారి చందు కార్యదర్శిగా దేవరకొండఅజయ్ ఉపాధ్యక్షులు భట్టి హరికృష్ణ, పున్ని పవన్,శివ ప్రసాద్ కళాశాల గర్ల్స్ కన్వీనర్ అఖిల,కో.కన్వీనర్,హంసలేక,కీర్తన,విష్ణుప్రియ నాయకులు జెట్టి వేణుగుంటి రాజు,దొమ్మటి శ్రీహరిరాజు, పవన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం




వెల్దండ జనవరి 29:(నిజం చెపుతాం) వెల్దండ మండల ఉపాధి హామీ ఉద్యోగులు తమకు రావలసిన జీతాలు గత రెండు నెలలుగా రాని కారణంగా ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా బుధవారం నాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందడంలో ప్రముఖ పాత్ర వహించి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరం. ఇట్టి విషయం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను
## రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్



వరంగల్ ప్రతినిధి జనవరి 29 నిజం చెప్పుతాం వరంగల్ రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై గ్రౌండింగ్ ఐ అలాగే ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను మరియు వివిధ జిల్లా కలెక్టర్ల ఎకౌంట్లో ఉన్న డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని దళిత బంధు సాధన సమితి పక్షాన సావితీస్తున్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కోకిల మహేష్ తెలిపారు. గత 13 నెలలుగా ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపిన విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్రప్రభుత్వం దానిని గుర్తించి ప్రక్రియను ప్రారంభించిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారులు కూడా అండగా ఉంటారని కాపాడుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతామని అన్నారు. దయచేసి రెండో విడత ద్వారా ఎంపికైన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి లబ్ధిదారుడికి జిల్లాల కలెక్టర్ అకౌంట్లో ఉన్న డబ్బులను తక్షణమే శరత్తులు లేకుండా వారి అకౌంట్లో జమ చేయాలని కోకిల మహేష్ అన్నారు త్వరలోనే రాష్ట్ర బృందం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మండల కి కలసి కృతజ్ఞతలు తెలియజేస్తామని ఈ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వివిధ రాజకీయ పార్టీలకు వివిధ ప్రజా సంఘాలకు మేధావులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు దళిత బంధు రాష్ట్ర అధ్యక్షులు కోకిల మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ ఎనుగందుల మొగిలి పరకాల నియోజకవర్గం దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు టేకు కార్తీక్ కోట ప్రమోద్ అన్వేష్ కొడిపక్క భాస్కర్ పొడిపాక రవీందర్ మరియు దళిత బంధు సాధన సమితి నాయకులు యువకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష డప్పులు వేల గొంతుకల ప్రదర్శన ను విజయవంతం చేయాలి

**- ఫిబ్రవరి 7 నా హలో మాదిగ చలో హైదరాబాద్**

ఇల్లంతకుంట జనవరి 29(నిజం చెపుతాం )లక్ష డప్పులు వేల గొంతుకల ప్రదర్శన ను విజయవంతం చేయుటకురకు పద్మ శ్రీ అవార్డు గ్రహీత శ్రీమందకృష్ణమాదిగఆదేశాలమేరకు,ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో,ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మాదిగల సన్నాహాక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది లక్ష డప్పులు వేల గొంతుకలు మహా ప్రదర్శనకు ప్రతి మాదిగ బిడ్డ డప్పువేసుకొని హైదరాబాద్ కి భారీగా తరలి రావాలని పిలుపును ఇవ్వడం జరిగింది అనంతరం ఎం ఆర్ పి ఎస్,మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్,కాసుపాక శంకర్,కాసుపాక,రాములు,ఆధ్వర్యంలో వంతడుపుల గ్రామ కమిటీ నీ ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగిందిఅధ్యక్షులు.సావనపెల్లి ప్రవీణ్ ఉపాధ్యక్షులు లింగాని ఓంకార్,సావనపెల్లి ఉమేష్మాదిగ కుల బంధువులు అందరూ పాల్గొన్నారు

## బండి సంజయ్ గద్దర్ పై మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకో

**- తీఅధ్యక్షుడు పార్నంది రామయ్య సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, (నిజం న్యూస్) కేంద్ర హోం సహాయ మంత్రిగా ఉంటూ బాధ్యత లేకుండా బండి సం జయ్ గద్దర్ పై వెనక్కి తీసుకోవాలని రామయ్య అన్నారు. బుధవారం గూడూరు సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం పెట్టడం జరిగింది. ఈ సమావేశం లో సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య మాట్లాడుతూ, బండి సంజయ్ గద్దర్ పై మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని మీరు అవార్డు ఇవ్వం అని మాట్లాడడం ఆయన ఒక నక్సలైట్ అని అనడం ఒక రాజకీయ నాయకుడిగా మాట్లాడినవా? లేదా భారతదేశ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా మాట్లాడిన స్పష్టం చేయాలి. ఎలా మాట్లాడినా పద్మ శ్రీ అవార్డుని భారతదేశానికి సేవ చేసిన కృషిని బట్టి అవార్డు ఇస్తారు. అని ఒక పార్టీకి అతీతంగా పార్టీ ఇస్తే తీసుకునే అవార్డు కాదది దానిని మర్చిపోయి బండి సంజయ్ అలా మాట్లాడడం సరైనది కాదు తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద పోరు తెలంగాణమా అనే పాటతో తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వ్యక్తిని ఆయన చేసిన పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది దాని ఫలితమే మీరు ఇప్పుడు కేంద్ర ఉప హోం మంత్రిగా కొనసాగుతున్నారు. దాన్ని మర్చిపోయారా బండి సంజయ్ గారు గద్దర్ కవి గాయకుడు ఒక తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో కూడా ఆయన పేరు ఉద్యమకారుడుగా ప్రజా గాయకుడిగా ఉన్న గద్దర్లు అవమానపరిచే విధంగా ఆయన ఒక నక్సలైట్ అని అనడం సిగ్గుచేటు గద్దర్ నక్సలు జానకి రాజీనామా చేసి 25సంవత్సరాల క్రితం అన్ని పార్టీలకు అతీతంగా అంబేద్కర్ భావాజలంతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల గౌరవంతో పోరాటం చేసిన వ్యక్తి గద్దర్ ఆ పోరాటంలో తనకు కూడా బుల్లెట్లు శరీరంలో ఉంచుకొని పోరాటం చేసిన వ్యక్తి గద్దర్ ఆయనను విమర్శించే స్థాయి మీది కాదు బండి సంజయ్. దీన్ని సామాజిక అధ్యయన వేదిక తరపున ఖండిస్తున్నాం ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి మండల అధ్యక్షులు చుంచా బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మహోత్సవాల




**- 18 సంవత్సరాలు పైబడి ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి**

**- తొర్రూర్ డిఎస్పి . కె.కృష్ణ కిషోర్,**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 29 నిజం న్యూస్ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా మరిపెడ మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తొర్రూర్ డిఎస్పి కె కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలి అంటే ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి ప్రయాణించాలి అని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కుటుంబానికి కలిగే నష్టాన్ని ఎవరు పూర్చలేరని ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వ్యవహరించాలని సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, త్రిబుల్ రైడ్ చేయకూడదని అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని . భద్రత మహోత్సవాలో తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ. రాజ్ కుమార్ , ఎస్సై లు సతీష్, సంతోష్ , సిరోలు ఎస్సై నాగేష్ మరియు ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ .కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు పాల్గొనడం జరిగింది

## అధిక ప్రమాద గర్భ ధారణ నిర్వాహ నియమాలపైన శిక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్, విజయకుమార్..






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, (నిజం న్యూస్).కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల ద్వారా ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాల పైన బుధవారం జిల్లాలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలోని ఎ.న్.ఎం లకు పట్టణంలోని పత్తిపాక రోడ్డు లో గల స్థానిక ఐ ఎం ఏ హాల్ లో (ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ) శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మాతా శిశు మరణాల రేటు తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం వివిధ పథకాలు కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, ఎంసిఎచ్ పోర్టల్ వంటివి సంస్థాగత ప్రసవాలను పెంచడానికి దోహదం చేసిందని మాతృ మరణాలను తగ్గించగలిగామని పేర్కొంటూ దాదాపుగా 20 నుంచి 30% గర్భాలు అధిక ప్రమాద వర్గానికి చెందినవని ఈ శిక్షణ ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు తమ విధినిర్వహణలో నైపుణ్యాలను పెంపొందించుకొని హై రిస్క్ గా ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి సూచనలు సలహాలు అందించుటకు దోదం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆర్మాన్ సంస్థ శిక్షకురాలు డాక్టర్ సౌజన్య, టెక్నీషియన్ ప్రసాద్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, పురుషోత్తం, అరుణ్ కుమార్ సౌమిత్, శ్రీనివాస్, రాజ్ కుమార్, ఉమాకర్, అరుణ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## అంబర్ పెట్ డివిజన్ లోని దుర్గ నగర్,ఆజాద్ నగర్,ప్రేమ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్ : జనవరి29( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు కొరకు దుర్గ నగర్ ఆజాద్ నగర్ ప్రేమ్ నగర్ లో స్థానిక నాయకులు స్థానిక బస్తీ ప్రజలు సంబంధిత సిబ్బంది తో కలిసి పర్యటించి ఏక్కడ నూతన స్ట్రీట్ లైట్ అవసరమో గుర్తించి ఆయా ప్రాంతాల్లో నూతన విద్యుద్దీపాలని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు మరియు ఆజాద్ నగర్ ప్రేమ్ నగర్ బస్తీలలో అపరిశుభ్రంగా వున్నటువంటి ప్రాంతాలని చూసి వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి క్లీన్ చేయించడం జరిగింది, అలాగే అవసరమైనచోట రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను చేపిస్తామని స్థానిక ప్రజలకి తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, %ంటు% భాస్కర్,బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు జగత్ సింగ్,మోహన్,శ్రీను,శ్రీకాంత్, భాష,ముస్తఫా,సంతోష్ చారి,శివ,సాంసంమ్, తదితరులు పాల్గొన్నారు

## కాటమయ్య రక్షణ కిట్టుపై అవగాహన

**- ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్..**



మాడ్గుల జనవరి 29 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంతో పాటు ఇర్విన్ లొ అర్వత గల గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిట్టు పై అవగాహన కల్పించినట్లు ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్యా నాద్ చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిట్టుపై ఈనెల 28 మంగళవారం మాడ్గుల మండల కేంద్రంలో,బుధవారం ఇర్విన్ లొ ఈ కిట్టు ఉపయోగించే విధానంపై గీత కార్మికులకు అవగాహన కల్పించినట్లు ఆయన చెప్పారు. త్వరలో శిక్షణ పూర్తి చేసుకున్న గీత కార్మికులకు కిట్టు అందజేయనున్నట్టు ఆయన వివరించారు. ఈ శిక్షణకు లైసెన్స్ ఉన్న గీత కార్మికులు,కో-ఆపరేటివ్ సొసైటీలో సభ్యత్వం ఉన్న వారు మాత్రమే అర్హులని ఆయన సూచించారు. ఎస్సైక్రిష్ణ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ శంకర్,బాబు,బాలస్వామి, బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి మాధవరెడ్డి, స్టేట్ కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు,గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు ఈనెల 31 చివరి తేదీ

**- మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి..**

మాడ్గుల జనవరి 29 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల రైతు భరోసా అందని రైతులు ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి ఒక ప్రకటనలో రైతులను కోరారు. ఆమె తెలిపిన వివరాల మేరకు 2024 డిసెంబర్ 31 వరకు నూతనంగా రైతు పాస్ పుస్తకం వచ్చిన రైతులందరు రైతు భరోసాకు అర్హులని ఆమె చెప్పారు. అర్హుత గల రైతులందరు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకం,జిరాక్స్ కాపీలను ఆయా గ్రామాలలోని రైతు వేదికల వద్ద ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈనెల 31 వరకు అందజేయాలని ఆమె సూచించారు.

## ఇర్విన్ లొ మేకలు అపహరణ

మాడ్గుల జనవరి 29 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కడారి వెంకటయ్య ఇంటి ముందు ఉన్న మేకల దొడ్డిలో ఒక మేక రెండు పిల్లలు మంగళవారం రాత్రి అపహరణకు గురైనట్టు బాధితుడు తెలిపాడు. ఆయన తెలిపిన వివరాల మేరకు రోజు మాదిరిగా మేకలను ఇంటి ముందు ఉన్న దొడ్డిలో ఉంచి రాత్రి సమయంలో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి ఒక మేక రెండు పిల్లలను సుమారు 25 వేల విలువగల మేకలు అపహరణకు గురైనట్టు బాధితులు వాపోయారు. ఈ విషయంపై మాడ్గుల పోలీస్ స్టేషన్ లొ బుధవారం ఫిర్యాదు చేసినట్టు ఆయన చెప్పారు.

## పైలట్ ప్రాజెక్టుగా సుద్దపల్లి గ్రామం ఎంపిక పట్ల గ్రామస్తుల హర్షం

**- మాజీ సర్పంచ్ గ్యార నరసింహ..**



మాడ్గుల జనవరి 29 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ చెప్పారు. అందుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, టి పి సి సి కార్యదర్శి సూదిని రామిరెడ్డి, రంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ మాట్లాడుతు మా గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో అర్హులైన115 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 19 మంది,225 కుటుంబాలకు రేషన్ కార్డులు, భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా రాష్ట్ర ప్రభుత్వం అందజేయడంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి....

**- పలు సమస్యలపై అఖిలపక్ష ఆధ్వర్యంలో రైల్వే**
**- డి.ఆర్.ఎం.కు వినతి పత్రం.**





బోనకల్ : జనవరి 29 నిజం చెపుతాం నూతనంగా నిర్మించిన మూడవ రైల్వే లైన్ తనిఖీ నిమిత్తం బుధవారం బోనకల్, ఆలపాడు గోవిందాపురం, రైల్వే స్టేషన్ కు విచ్చేసిన రైల్వే డిఆర్ఎం భర్తేష్ కుమార్ జెన్ కు అఖిలపక్ష నాయకులు స్థానికులతో కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగినది. 117 వ గేట్ వద్ద రాకపోకలు జరగకుండా పూర్తిగా మూసివేయడం వలన గేట్ కు ఉత్తరం వైపు ఉన్న వారికి ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, దూర ప్రాంతాలకు వెళ్లాలంటే శాతవాహన, ఇంటర్ సిటీ,పద్మావతి లాంటి ఎక్స్ప్రెస్ లు నిలుపుదల చేయాలని, రిజర్వేషన్ల కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్, సిపిఎం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, కిలారి సురేష్ తెల్లాకుల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు,సైదా నాయక్, బిపి నాయక్, బిజెపి నాయకులు తాళ్లూరి సురేష్ జంపాల రవి,సీపీఐ నాయకులు ఆకెన పవన్ మాజీ సర్పంచ్ ఎస్.కె వజీర్, బాగా నాగేశ్వరరావు, పాపారావు, భాగం రాకేష్, గండమాల రాయప్ప, గండమాల చుక్క రావు ,వ్యాపారస్తులు పల్లబోతుల గోపి,రంగా జనార్దన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# పి డి ఎస్ యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి :పి డి ఎస్ యూ




భద్రాచలం జనవరి 29 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో ఫిబ్రవరి 4,5తేదీలలో జరిగే జనరల్ కౌన్సిల్ పోస్టర్లు దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరణ. విద్యారంగ బలోపేతం కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం,ఫిబ్రవరి 4,5 తేదీలలో బత్తుల నగర్, భద్రాచలం పట్టణంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. మంగళవారంచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం కళాశాలలో పిడిఎస్యు భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునగల శివప్రసాద్ అధ్యక్షతన సభ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు, గుర్తించారనిఅన్నారు. రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మనవిద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడిచినా ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పెనుమారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులు భర్తీ చేయడం వదిలేశారని, విశ్వవిద్యాలయాలలో కనీస సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం, దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పీడీఎస్యూ రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్త విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో చర్చించి భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి, విద్యారంగ సమస్యలపై అనేక తీర్మానాలు చేసి,విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీష్ మహేష్ తరుణ్ అలేఖ్య , వర్షిని తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం



తిరుమలాయపాలెం జనవరి 29 నిజం చెబుతాం న్యూస్,, జనవరి 31వ తేదీన ఖమ్మం నగరంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మందు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని. మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం పిలుపునిచ్చారుఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులకు కార్యకర్తలకు ముఖ్యులకు అభిమానులకు ఆత్మీయ కుల బంధువులందరికీ తెలియజేయునది మిత్రులారా జనవరి 31న జరుగు మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమైక్య తెలంగాణ ఆవిర్భావ సభ కు విద్యార్థులతో పాటు యువకులు సంఘ నాయకులు అందరు కూడా పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ మాలల యొక్క సత్తా ఏంటో తెలియజేయాలని ఈ సందర్భంగా మాల మహానాడు ఏసి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ తెలియజేసినారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే వివిధ మండలాలలో ఉండబడినటువంటి మండల కమిటీలు గ్రామ కమిటీలు ప్రతి ఒక్కరు కూడా శక్తియుక్తులను ఓడిపి ఖచ్చితంగా చిత్తశుద్ధితో పనిచేయాలని గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గౌరవ జి చెన్నయ్య వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కె.ఆర్ నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ జూపూడి ప్రభాకర్ రావు, గౌరవ ఐఏఎస్ ఆఫీసర్ శ్రీ పి ఎస్ ఎన్ మూర్తి, మరో ఐ ఆర్ ఎస్ అధికారి ఉప్పలేటి దేవి ప్రసాద్, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ అధికారి శ్రీ పిల్లి బాలరాజు, బహుజన ప్రజా గాయకులు రేంజర్ల రాజేష్, సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి డిగాంబర్ కాంబ్లి, మహాసేన అధ్యక్షులు మహాసేన రాజేష్, ఏ ఎం ఎస్ ఏ ,మందాల భాస్కర్, మరియు మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు కావున ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాలలాత్మీయ బంధువులందరికీ గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ తెలియజేసినారు.

# మొగలిగిద్ద, చించోడు మండలాలను ప్రకటిస్తే రెండు మండలాలకు రెండు కోట్లు

**- రెండు కోట్ల చెక్కులను ముఖ్యమంత్రికి ఇస్తా**



షాద్నగర్ నిజం చెపుతాం జనవరి 29 ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మొగిలిగిద్ద చించోడు గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయాలని ధర్నాలు చేసి, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇంకా మండలాలుగా ప్రకటించకపోవడం ఏమిటని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్సీ నాగూర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాభిష్టం మేరకు నడుచుకోవాల్సిన ప్రభుత్వాలు తెలంగాణలో ఎన్నో గ్రామపంచాయతీలు మండలాలు ప్రకటించినప్పటికీ, మొగిలిగిద్ద చించోడులను మండలాలుగా ఏర్పాటు చేయకపోవడం కేవలం ప్రకటనలకే పరిమితం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇంకా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఒకవేళ మొగిలిగిద్ద చించోడు మండలాలను 48 గంటల్లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తే నేనే ఆయనకు ఎదురెల్లి స్వాగతిస్తానని, సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తానని, రెండు మండలాలకు, ఒక్కొక్క మండలానికి కలిపి కోటి రూపాయల అభివృద్ధి విరాళం స్వయంగా ముఖ్యమంత్రి కి చెక్కు రూపంలో ఇస్తానని మీడియా సమావేశంలో తెలియజేశారు. పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం షాద్నగర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణాన్ని ఎందుకు చేపట్టడం లేదని, అందుకు సంబంధించిన నిధులు లేవా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తే తన వంతు సహాయ సహకారాలు అందించి వస్తు రూపకంగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు. ఇదే సమావేశంలో మొగిలిగిద్ద వాసి గుట్ట రాజు మాట్లాడుతూ ఇంతకుముందు తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుతం ఎమ్మెల్యే శంకర్ వెంబడి తిరిగి మొగిలిగిద్ద మండలం కోసం అనేక ధర్నాలు చేశామని, రోడ్లపై బైఠాయించి నిరసన తెలిపామని, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని, కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గ్రామంలో అధిక మెజారిటీ ఇచ్చామని, గెలిచిన తర్వాత సంవత్సరం వరకు కూడా మండలాన్ని ప్రకటించకపోతే పరిణామాలు కూడా అలాగే ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గతంలో మొగిలిగిద్దను మండలంగా ప్రకటించాలని పోరాటం చేసిన మొగిలిగిద్ద గ్రామస్తులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ లో కార్డెన్ సర్చ్...



### - 34 ద్విచక్ర వాహనాలు, 3 కార్లు, 4 డొమెస్టిక్ సిలిండర్లు, నిషేధించబడిన గుట్కాలు, హుక్కా మెటీరియల్ స్వాధీనం..



గండిపేట్, జనవరి 29 (నిజం చెపుతాం): ప్రజల్లో భద్రత కల్పించడం కోసం ఈ కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు గోల్కొండ ఏసిపి మహమ్మద్ ఫయాజ్ తెలిపారు. బుధవారం ఉదయం లంగర్ హౌస్ సీఐ రఘు కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లో కార్డెన్ సర్చ్ 100 మంది పోలీసులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ వాహనాలు కలిగి ఉన్న వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని అంతేకాకుండా వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్ కూడా ఉండాలని తెలిపారు. ప్రమాదకరమైన పేలుడు సంభవించే వస్తువులు ఇండ్లలో పెట్టుకోకూడదని హెచ్చరించారు. ఈ కార్డెన్ సర్చ్ లో 34 ద్విచక్ర వాహనాలతో పాటు మూడు కార్లు, నాలుగు డొమెస్టిక్ సిలిండర్లు, నిషేధించబడిన గుట్కాలు, మద్యం సీసాలు, హుక్కా కు సంబంధించిన మెటీరియల్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్ లో లంగర్ హౌస్ సీఐ రఘుకుమార్, గోల్కొండ సిఐ సైదులు తోపాటు సుమారు వందమంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమైక్య క్యాలెండర్ ఆవిష్కరణ



మెట్ పల్లి జనవరి 29 (నిజం చెపుతాం) న్యూస్ కోరుట్ల నియోజకవర్గం ఆధ్వర్యంలోలి జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా 2025 క్యాలెండర్ రాష్ట్ర నాయకులు శ్రీ కొమిరెడ్డి కరం చెంద్ మరియు మెట్ పల్లి డీఎస్పీ రాములు చేతులమీదుగా ప్రరంభించరు ఇట్టి కార్యక్రమం లో రాపెల్లి శివకుమార్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరియు స్టేట్ లీగల్ అడ్వైజర్.రాంపల్లి బాలరాజ్ రాష్ట్ర అధికార ప్రతినిధి గజ్జెల్లి గణేష్ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ రంగు అశోక్ కోరుట్ల నియోజకవర్గం అధ్యక్షులు కమటం ఉదయ్ కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నల్ల ప్రశాంత్ కోరుట్ల నియోజకవర్గం ఉపాధ్యక్షులు కటుకం గణేష్ కోరుట్ల పట్టణ అధ్యక్షులు గుండేటి సంతోష్ నేత కోరుట్ల మండల అధ్యక్షులు చెరుమళ్ళ నాగేంద్ర మెట్పల్లి పట్టణ అధ్యక్షులు దాసరి రవికుమార్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్





### -బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ ప్రెస్ మీట్
### - నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు నిరంజన్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్

ఊర్కొండ న్యూస్ 29 నిజం చెబుదాంనాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి విచ్చేసి ప్రత్యేక దర్శనం పూజలు చేసి. అనంతరం శాలువలతో సన్మానం చేశారు. ఆంజనేయ స్వామి చాలా మహిమ గలవారని మనసులో అనుకున్నవి ఏవైనా సరే ఆంజనేయ స్వామి సన్నిధిలో కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆంజనేయ స్వామి అని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ తెలిపారు . అనంతరం ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ప్రజలకు రైతులకు మోసం చేస్తుందని. కాంగ్రెస్ పార్టీని ప్రజలు రైతులు యువకులు నమ్మి పరిస్థితులు లేదని. చెప్పేటి ఒకటి చేసేది ఒకటి నిమిషం నిమిషానికి కాంగ్రెస్ ప్రభుత్వం మాట మారుస్తుందని. స్థానిక సంస్థలలో బిజెపి అభ్యర్థులు ప్రతి గ్రామం నుంచి పోటీ చేస్తారని తెలిపారు. బిజెపిలో రెండు వర్గాలుగా ఎందుకు విభజించింది అంటే కొంత అవగాహన లోపం వల్ల కానీ కొన్ని పరిస్థితుల వల్ల గాని అలా జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలలో వర్గపూరు లేకుండా కలిసికట్టుగా బిజెపి పార్టీ సిద్ధాంతాలకు లోబడి అందరూ నాయకులు కార్యకర్తలు పని చేస్తారని తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి జెండా ఖాయమని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ తెలిపారుబిజెపి సీనియర్ నాయకులు తాడెం చిన్నకొమ్మగోని వెంకటయ్య గౌడ్ఆనంద్ గౌడ్గుజ్జుల ప్రతాపరెడ్డి సామల నాగరాజు అవినాష్శ్యాంసుందర్ రెడ్డి వెంకట్ నర్స్ టి అరవింద్ గౌడ్ తిరుపతి రెడ్డి నారాయణ రెడ్డి వివిధ గ్రామాల బిజెపి %దీజేవీ% నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కాలభైరవ స్వామి ఆలయంలో విశేష పూజలు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 ( నిజం చెబుతాం )ఉప్పల్ భగాయత్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో పుష్య మాస చివరి రోజు మౌని అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంభమేళా జరుగుతున్న సందర్భంగా మౌని అమావాస్య పురస్కరించుకొని భక్తులు అత్యధికంగా పుణ్య స్థానాలకు వెళ్తారు, కుంభమేళాలో జరిగే పుణ్య స్థానాలకు బదులు ఉప్పల్ కాలభైరవ స్వామి ఆలయంలో ఉష్ణందాదీపాలను వెలిగించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ పుణ్యస్నానాలు చేసినంత పుణ్యం దక్కుతుందని అన్నారు ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు రామకృష్ణ పద్ధతులు కన్నయ్య పంతులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు ఇచ్చారు, అనంతరం



ఆలయ కమిటీ కాంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి నిదన కవి సుధాకర్ ఎం రమాకాంత్ రెడ్డి పొట్లూరి ఉపేందర్ ఈగ సంతోష్ రెడ్డి గారి సజీవరెడ్డి, చింతల నరసింహారెడ్డి, ఏలూరు నరసింహారెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శాలువాతో సన్మానించారు, అనంతరము



ఆలయ కమిటీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అశేష భక్తులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల్ అన్ని పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలకు కట్టుబడి ఉండాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 ( నిజం చెబుతాం )రాచకోండ కమిషనర్ రహదారి భద్రత మాస ఉత్సవాలను ఏ సి ఈ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ, విజ్ఞాన్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ, సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, కళాశాల బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ఈ రహదారి భద్రతా శిక్షణా అవగాహన కార్యక్రమంలో సుమారు 1200 వరకు పాల్గొన్నారు డిసిపి రోడ్డు భద్రత కె మనోహర్, డిసిపి ట్రాఫిక్ ఎస్. మల్లా రెడ్డి, డిసిపి ట్రాఫిక్- యి వి శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు విద్యార్థులలు వారు తండ్రులను ఇష్టమైన వారిని గుర్తు చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్ యాక్సిడెంట్ బాధితుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు, రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వమని ప్రేక్షకులను కోరారు. రహదారి భద్రతను నిర్ధారించడంలో డ్రైవర్లు విద్యార్థుల కీలక పాత్రను పోలీసు కమిషనర్ జి సుధీర్ బాబు ఐపిఎస్ చెప్పారు. ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు మద్దతు ఇస్తూ "ట్రాఫిక్ యోధులు" కావాలని ఆయన వారిని ప్రోత్సహించారు. వివిధ భద్రతా సమస్యలపై అవగాహనను



ప్రోత్సహించడంలో రాచకోండ సెక్యూరిటీ కౌన్సిల్ చేసిన ప్రయత్నాలను కమిషనర్ ప్రశంసించారు. బాధ్యతాయుతమైన ప్రవర్తన యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు, విద్యార్థులు డ్రైవర్లు నడుస్తున్నప్పుడు, సైక్లింగ్ లేదా రహదారిపై ద్విచక్ర వాహనాలను నడుపుతున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంకా, అతను రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటానికి ప్రతి ఒక్కరి నుండి ప్రతిజ్ఞ చేయించారు



ఏ సి ఈ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణ యొక్క మద్దతును అభినందించారు ట్రాఫిక్ మార్షల్స్ యొక్క స్వచ్ఛంద సేవలను మెచ్చుకున్నారు ..ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో చీఫ్ కోఆర్డినేటర్ ఎంఎస్ సావిత్రి ముథయాలా, రోడ్ సేఫ్టీ-కోఆర్డినేటర్లు ఎం ఆర్. ఘట్కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు. అదనంగా, ఈ కార్యక్రమంలో అర్చాన ఇన్స్పెక్టర్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## పి.డి.ఎస్.యు రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక..



### - అధ్యక్షులు ఎస్.వి శ్రీకాంత్ ,
### - ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 (నిజం చెబుతాం)ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గం నిన్న ఖమ్మంలో జరిగిన రెండు పీ.డీ.ఎస్.యూ ల ఐక్యత సభ జరిగింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గం 45 మందితో ఎన్నికయింది. సంస్థ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎస్.వి.శ్రీకాంత్(సిద్దిపేట), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొడపంగి నాగరాజు(హైదరాబాద్)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పి.మహేష్(హైదరాబాద్),బోనగిరిమధు(మహబూబాబాద్),పి. కిరణ్( సూర్యాపేట), డి.శ్రీకాంత్( మంచిర్యాల),జె.రాజేశ్వర్( నిజామాబాద్),సంతోష్( నాగర్ కర్నూల్), మంద నవీన్ (హైదరాబాద్), రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా గౌతం( నిజామాబాద్),జె.తిరుపతి( ఆసిఫాబాద్),జీ.మస్తాన్( ఖమ్మం),కె. శ్రీనివాస్( హైదరాబాద్),డి.ప్రణయ్( భద్రాద్రి కొత్తగూడెం),జీ.అజయ్( వరంగల్), ఎం.ప్రవీణ్( యాదాద్రి భువనగిరి) కోశాధికారిగా రాణా ప్రతాప్( కరీంనగర్) లతో 28 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. 2013లో విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాల్లో వేరువేరు విప్లవ ప్రవంతులుగా విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గాలు నిన్నటి ఐక్యత సభతో తిరిగి ఒక్కటయ్యాయి. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.వి శ్రీకాంత్, పొడపంగి నాగరాజు మాట్లాడుతూ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి,కోలా శంకర్ చేరాలు లాంటి ఎంతోమంది విప్లవ వీర కిశోరాల అమరత్వాలతో పీ.డీ.ఎస్.యూ బిగిపిడికిలి జెండా నేడు దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని అన్నారు. నక్సల్బరి, శ్రీకాకుళం, తెలంగాణ రైతాంగ సాయుధ రైతాంగ పోరాట వారసత్వ ఒరవడితో గత 50 సంవత్సరాలుగా ఎన్నో పౌర, ప్రజాస్వామిక, విద్యార్థి ఉద్యమాల్లో సమరశీల పోరాటాలు నిర్వహించిందనీ, సమానత్వ సమాజ స్థాపన కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ ఆశయ సాధనకై పీ.డీ.ఎస్.యూ రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం ముంచుకొస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ సందర్భంగా కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించేలా తీసుకొచ్చిన యూజీసీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని.ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించి అన్ని ఉద్యోగ అవకాశాలలో ఏ.బి.సి.డి వర్గీకరణ అమలు చేయాలని. కార్పొరేట్ విద్యా సంస్థలలో జర్గుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేపట్టాలని కఠిన చర్యలు తీసుకోవాలని. డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని.పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో గిరిజన,మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కై రాష్ట్రంలో బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు.

## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో కుంకుమ అర్చన,అన్న ప్రసాద వితరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ జనవరి 28 (నిజం చెబుతాం) ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో పుష్య మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన చైర్మెన్ శ్రీ లాలుకోట వెంకటచారీ,ఉప్పోజి బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,పల్లెర్ల గోపి, చోల్లేటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,శమిర్ పేట హనుమంతు రెడ్డి,ఎసురి యాదగిరి, బజార్ జగన్నాథ్ గౌడ్,పిట్టెల రాం చందర్,శ్రీనివాస్ రావు,శ్రీనివాస్ గౌడ్, మందుముల అంజిరెడ్డి, మామిల్ల



బాల్ రాజు, శ్రీనివాస్, మల్లేశ్,మహేష్, సంతొష్,సాయి,శివ,ఉపేందర్, మరియు బింగి దశరథ్ గౌడ్,శ్రీకాంత్ చారి,పాపయ్య గౌడ్, మల్లేశ్, ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్,మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ ను సన్మానించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 (నిజం చెబుతాం ) పద్మశ్రీ మందకృష్ణ మాదిగను మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి ఏనుగు సుదర్శన్ రెడ్డి సన్మానించారు అనంతరము ఆయన మాట్లాడుతూ దశాబ్దాల సామాజిక పోరాట ఉద్యమ కెరటం,ఆరోగ్య శ్రీ ప్రదాత వికలాంగుల వితంతు వృద్ధాప్య



పింఛన్ల కొరకు పోరాట యెదుడు ఎస్సీలలో అణగారిన వర్గాల పక్షాన న్యాయమైన అవకాశాల కొరకు మూడు దశాబ్దాల అలుపెరుగని పోరాట శిఖరం మందకృష్ణ కు పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా వారికి శుభాభినందనలు

## నగర అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల సేవలు అమూల్యమైనవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 ( నిజం చెబుతాం )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో సీనియర్ సిటిజెన్స్ చేస్తున్న సేవలు, వారి సలహాలు, సూచనలు అమూల్యమైనవని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు పీ.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మేయర్ పాల్గొన్నారు. వృద్ధులు తమ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సూచనలు, సలహలు ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న శాశ్వత భవనం కల త్వరలోనే నెరవేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పాలక మండలి సుమారు రూ.30లక్షలతో తీర్మాణం చేయడం జరిగిందని త్వరలోనే నిర్మాణానికి అవసరమైన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలకు సేవ చేసే అవకాశం కలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ సీనియర్ సిటిజెన్ భవన నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.అనంతరం శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేందర్,ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.